ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

ఏప్రిల్ 2015
₹10



ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

సంపుటం: 72 సంచిక: 4 ఏప్రిల్ 2015



**సంపత్కరాణి సకలేంద్రియ నందనాని**
**సామ్రాజ్య దాన నిరతాని సరోరుహాక్షి।**
**త్వద్వందనాని దురితా హరణోద్యతాని**
**మామేవ మాతరనిశం కలయంతు మాన్యే॥**

కమల పత్రముల వంటి కన్నులు కలిగిన పూజనీయురాలవైన ఓ తల్లీ! నీకు అర్పించిన నమస్కారములు మాకు సంపదలు కలిగించునవి, సకలేంద్రియాలకు తృప్తిని కలిగించునవి, సామ్రాజ్య వైభవమును కలిగించునవి, పాపములను హరింపజేయునవి. ఓ తల్లీ! అవన్నీ నిరంతరం మాకు ప్రాప్తించుగాక! – శ్రీకనకధారా స్తోత్రమ్

# సూక్తి సౌరభం

**సోత్సాహానాం నాస్తి అసాధ్యం నరాణాం**
**మార్గారబ్ధాః సర్వయత్నాః ఫలన్తి।**
**కాష్ఠాదగ్నిః జాయతే మథ్యమానాత్**
**భూమిస్తోయం ఖన్యమానా దదాతి॥**

“ఉత్సాహంతో పరిశ్రమించే మానవులకు ఏదీ అసాధ్యం కాదు. లక్ష్యసాధనకు చేసే సర్వయత్నాలూ ఫలిస్తాయి. కట్టెలకు రాపిడి కలిగిస్తేనే అగ్నిపుడుతుంది. కష్టించి తవ్వితేనే భూమి జలాన్ని ఇస్తుంది”.

**ధనలక్ష్మిని సేవించిన**
**ధనమార్జింపంగ వచ్చు ధర్మముగానే**
**ధనహీనులకు నొసంగెడు**
**ధనమే మూలంబు ముక్తిదారికి వేమా!**

“ఓ వేమా! ధనదేవత అయిన లక్ష్మీదేవిని పూజించినట్లయితే ఆమె కృపతో ధర్మమార్గములో ధనాన్ని సంపాదించవచ్చు. ఆ ధనాన్ని పేదలకు దానం చేస్తే అదే ముక్తికి మార్గమవుతుంది.”

# లోపలి పేజీల్లో...


6 సంపాదకీయం
హృదయ క్షేత్రంలో నిజరూప దర్శనం

8 భగవత్పాదుల భక్తితత్పరత

9 అవతార పురుషుని అరుదైన ప్రయాణం

10 పలికెడిది భాగవతం
తెరపి లేదు రాత్రిందివములే!

12 మన సంస్కృతి
విదేశాలలో భారతీయ సంస్కృతి

15 నిగమ నిగమాంత వర్ణిత...

16 పరిప్రశ్న

17 రామకృష్ణ భక్తి సూత్రాలు

18 ప్రార్థనే పరమార్థంగా...

19 మహాపురుషుని సాన్నిధ్య స్మృతులు

20 ముందు జన్మకు పెట్టుబడి

21 ధీరవాణి
పరహితానికై పాటుపడండి!

22 అశేష విశేషాల అక్షయ తృతీయ

24 ప్రయాణ ప్రయాస

26 సంయమనంతో సానుకూలత

27 యువవాణి
మితమే హితం!

28 వాదాలు వివాదాలు

30 అజ్ఞాత ఆశాజ్యోతి

31 ముందుకు సాగిపో!

35 వికాస మంత్రాలు

36 భగవద్గీత – సద్గుణ సుధ
కార్యసాధనకు ఓ షరతు!

37 జీవనోద్యానంలో మానవతా పరిమళాలు
దేహమున్న విదేహి! / చదువు ఎంతవరకు?

38 బొమ్మల కథ
రామానుజుల వైభవం


ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు. – సంపాదకులు

**ప్రియ పాఠకులారా!**

## శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

- 'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారిన పక్షంలో 7వ తేదీ లోగా మాకు తెలియపరచినట్లయితే, వచ్చే నెల సంచిక నుండి మీ కొత్త చిరునామాకు పంపబడును.
- ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... – సర్క్యులేషన్ మేనేజర్


KCP CEMENT
CONCRETE CEMENT
Since 1958

With Best Compliments From
CHAIRMAN & MANAGING DIRECTOR
THE KCP LIMITED
KCP కంపెనీ వారు "శ్రీరామకృష్ణ ప్రభ" మాసపత్రికను
1000 గ్రంథాలయాలకు స్పాన్సర్ చేశారు

KCP Sreshtaa CEMENT
THE NEW GENERATION CEMENT

Cement Marketing Division : Plot No. 10, Gayatri Hills, MP & MLA's Colony, Road No. 10 C, Jubilee Hills, HYDERABAD - 500033.
Tel : 040-2325 3503 to 505, Fax : 2325 3500, Cell : +91 99895 97775 / 9866305145, E-mail : ramakrishna.k@kcp.co.in
Registered Office : No. 2, Dr.P.V.Cherian Crescent, Egmore, CHENNAI - 600 008. Tel : 044 66772668, Fax: 044 66772620, CIN L65991TN1941PLC001128



# హృదయ క్షేత్రంలో నిజరూప దర్శనం

భగవంతుడు ఆగ్రహిస్తే ఈ సృష్టిలో ఏ శక్తీ రక్షించలేదు. భగవంతుడు అనుగ్రహిస్తే ఈ సృష్టిలో ఏ శక్తీ శిక్షించలేదు – ఈ పరమసత్యాన్ని సుస్పష్టం చేసేది హిరణ్యకశిపుడు, ప్రహ్లాదుల చరితం. అయితే ఈ చరాచర సృష్టిలోని సర్వ జీవరాశులూ భగవంతునిచే సృజింపబడినప్పుడు, సర్వజీవులూ ఆయన సంతానమే అయినప్పుడు భగవంతుడు ఒకరిని శిక్షించడం, మరొకరిని రక్షించడం ఎందుకు? సకల జీవకోటినీ సమదృష్టితో చూడవలసిన ఆ పరమాత్మునికి ఈ పక్షపాత వైఖరి ఎందుకు? నిజానికి, సర్వజీవుల పట్ల భగవంతుడు చూపే ప్రేమలో భేదం లేదు. కానీ ప్రేమను చూపే ప్రక్రియలో భేదముంది. అంతే! ఎలాగంటే ఆసురీగుణాలున్న హిరణ్యకశిపుడి లాంటి వారిని శిక్షించి అనుగ్రహిస్తాడు; దైవీగుణాలున్న ప్రహ్లాదుడి లాంటి వారిని రక్షించి అనుగ్రహిస్తాడు. అనుసరించే మార్గమేదైనా అందరినీ ఉద్ధరించడమే పరమాత్ముని ఉద్దేశం.

మానవుడిగా పుట్టి దానవుల కన్నా హీనంగా జీవిస్తున్న వారికి, దానవునిగా పుట్టి పరమ భాగవతోత్తమునిగా జీవించడమెలాగో చూపిస్తుంది ప్రహ్లాదుని జీవితం. అధికారమదంతో మత్తెక్కి విపరీత బుద్ధులతో వ్యవహరించే వారి జీవితం ఎలా వినాశనమవుతుందో నిరూపిస్తుంది హిరణ్యకశిపుని జీవితం. భగవంతుని సర్వజ్ఞత్వం ముందు మానవుని మేధ అల్పమనీ; భగవంతునిచే సృష్టింపబడినవాడే మితిమీరిన తెలివితేటలను ప్రదర్శిస్తే, ఇక అతణ్ణి సృష్టించిన వాడు ఇంకెన్ని తెలివితేటల్ని ప్రదర్శించగలడో నిరూపిస్తుంది నరసింహావతారం. భగవంతుని సర్వజ్ఞత్వాన్నీ, సర్వశక్తిమంతత్వాన్నీ, సర్వవ్యాపకత్వాన్నీ నిరూపించే అవతారం 'నరసింహావతారం'.

**హృదయమే సింహాచలం:** శ్రీహరి ఉగ్రనరసింహునిగా అవతరించి హిరణ్యకశిపుని వధించాడు. నరసింహుని ఉగ్రరూపాన్ని ప్రహ్లాదుడు శాంతింపజేశాడు. ప్రహ్లాదుని కోరిక మేరకు హిరణ్యాక్షుణ్ణి వధించిన వరాహ రూపంతోనూ, హిరణ్యకశిపుణ్ణి వధించిన నరసింహ రూపంతోనూ కలసి వరాహ నరసింహునిగా సింహాచలంపై కొలువు తీరి ఉన్నాడు. ప్రహ్లాదుడు నిర్మించిన ఈ దేవాలయాన్ని, పురూరవ చక్రవర్తి పునరుద్ధరించాడనీ; శ్రీవరాహ లక్ష్మీనరసింహునిగా బ్రహ్మాదిదేవతలతో అర్చనలను అందుకుంటున్నాడనీ; స్వామి ఆదేశం ప్రకారం మూలవిరాట్టుకి చందనపూత వేయడం జరుగుతుందనీ స్కాంద పురాణంలోని 'శ్రీసింహాచల క్షేత్ర మాహాత్మ్యం' తెలుపుతోంది. ప్రతీ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ (అక్షయ తృతీయ) నాడు చందనపూతను తొలగిస్తారు. ఈ చందనోత్సవం జరిగిన ఒక్కరోజే స్వామివారి నిజరూప దర్శనం లభిస్తుంది.

మనం నిత్యం ఆ పరమాత్ముని నిజరూప దర్శనాన్ని పొందాలంటే ఏం చేయాలి? పోలీసును చూసి దొంగ భయపడతాడు. కానీ పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న తండ్రిని చూసిన కుమారుడు మాత్రం భయపడడు. అదేవిధంగా అసురగుణాలున్న హిరణ్యకశిపుడు నరసింహుని ఉగ్రరూపాన్ని చూసి భయకంపితుడయ్యాడు. కానీ దైవీగుణ సంపన్నుడైన ప్రహ్లాదుడు మాత్రం భయపడకుండా స్వామి ఒడిలో కూర్చోగలిగాడు. జగత్పిత అయిన భగవంతుడు మన సంరక్షకుడనే భక్తి భావన కలిగిన భక్తుడు భయపడడు. అందుకు సాధనతో మన హృదయ క్షేత్రాన్ని పవిత్ర సింహాచల క్షేత్రంగా మలచుకోవాలి.

ఇంతకీ ఈ ప్రహ్లాద, హిరణ్యకశిపులు ఎక్కడ ఉన్నారు? వీరిద్దరి నివాసస్థానం మన మనస్సే! మన మనస్సులో దైవీగుణాలు ప్రభవిల్లితే ఉద్ధరింపబడతాం; ఆసురీగుణాలు ప్రజ్వరిల్లితే పతనమవుతాం. నరసింహుని ఉగ్రరూపాన్ని చూసి భయకంపితుడైన హిరణ్యకశిపునిలా కాకుండా, ప్రహ్లాదునిలా ప్రశాంతంగా స్వామి నిజరూపాన్ని దర్శించాలంటే మనం అలవర్చుకోవాల్సిన లక్షణాలేమిటో పరిశీలిద్దాం:

**ద్వంద్వ వైఖరి దానవ లక్షణం:** శ్రీహరి వరాహావతారమెత్తి హిరణ్యకశిపుడి తమ్ముడైన హిరణ్యాక్షుణ్ణి వధించాడు. ఈ వార్త విన్న హిరణ్యాక్షుని భార్య ఉపదానవి, తల్లి దితి విలపిస్తుంటే హిరణ్యకశిపుడు వారిని ఓదారుస్తూ 'తల్లి, తండ్రి, భార్య, పుత్రులు... ఈ భవబంధాలన్నీ భ్రాంతియే! ఈ దేహం మరణించినా దేహి మాత్రం శాశ్వతం. సృష్టి స్థితి లయాలకు కారణభూతుడైన భగవంతుణ్ణి తెలుసుకోవాలి' అని వేదాంతసారాన్ని నూరిపోశాడు.

ఈ భువిపై ఎవరూ శాశ్వతం కాదని బోధించిన హిరణ్యకశిపుడు కఠోర తపస్సు చేసి, బ్రహ్మ ప్రత్యక్షమైతే 'ఓ దేవా! నీచే సృజించబడిన జీవుల వల్ల నాకు మరణం లేకుండా చేయి' అని వరాన్ని కోరాడు.

ప్రహ్లాదుడు నిత్యం శ్రీహరి నామస్మరణలో తన్మయుడై ఉండేవాడు. శ్రీహరి పాదాలను ఆశ్రయించినవారే శాశ్వతానందాన్ని పొందగలరని విశ్వసించాడు. ప్రహ్లాదుడు తింటున్నా, తిరుగుతున్నా, నిద్రిస్తున్నా, మాట్లాడుతున్నా నిరంతరం శ్రీహరి పాదపద్మాల చింతనామృతాన్ని గ్రోలుతూ ఉండేవాడు. తండ్రి హిరణ్యకశిపుని అకృత్యాలను చూసిన ప్రహ్లాదుడు "తండ్రీ! 'నేను, నా వారు' అనే అజ్ఞానచీకటిలో అలమటిస్తూ అంతఃపురంలో జీవించడం కన్నా, సమస్త సృష్టికి ఆధారభూతుడైన ఆ శ్రీహరిని స్మరిస్తూ అరణ్యాలలో చరించడమే ఉత్తమం" అని నిజతత్త్వాన్ని బోధించాడు.

ప్రహ్లాదుడు తన మనస్సులోని మాటనే చెప్పాడు, తాను ఆచరించిన దాన్నే విశదపరిచాడు. అంతేకానీ హిరణ్యకశిపునిలా ఆలోచన ఒకటి, ఆచరణ మరొకటి కాదు. ద్వంద్వ వైఖరిని వదలి, మాట-మనస్సు; ఆలోచన-ఆచరణ ఏకమయ్యేలా జీవించాలి. అప్పుడు మనలోని హిరణ్యకశిపుడు నశించి, ప్రహ్లాదుడు ఉద్భవిస్తాడు. అందుకే యోగివేమన ద్వంద్వ వైఖరితో వ్యవహరించేవారు లోకంలో అందరినీ మెప్పించవచ్చేమో గానీ, ఆ పరమాత్ముడిని ప్రసన్నం చేసుకోవడం సాధ్యం కాదంటూ *'మాటలాడు నొకటి మనసులోన నొకటి, ఒడలి గుణము వేరె యోచ వేరె, ఎట్టుగల్గు ముక్తి యీలాగు తాముండ'* అని అంటాడు.

**అధికారమదంతో అనర్థం:** హిరణ్యకశిపుడు తన అతి తెలివితేటల్ని ఉపయోగించి మరణం లేకుండా వరాన్ని ప్రసాదించమని బ్రహ్మను కోరుతూ "ప్రభూ! గాలిలో గానీ, భూమి మీద గానీ; నీళ్ళలో గానీ, ఆకాశంలో గానీ; రాత్రి గానీ, పగలు గానీ; చీకటిలో గానీ, వెలుగులో గానీ; రాక్షసుల చేతగానీ, జలచరముల చేతగానీ; క్రూరమృగముల చేతగానీ, సర్పముల చేతగానీ; దేవమనుష్యాదుల చేతగానీ, అస్త్రశస్త్రాలతో గానీ నాకు మరణం సంభవించకుండా అనుగ్రహింపుము" అని నిబంధనలను విధించాడు. బ్రహ్మ అనుగ్రహం పొందిన హిరణ్యకశిపుడు తనకు మరణం లేదని విర్రవీగాడు. ముల్లోకాలనూ స్వాధీనపరచుకొని ఇంద్రాది దేవతలను, నారదాది మహర్షులను సైతం సేవకులుగా చేసుకున్నాడు. ముల్లోకాలకూ అధిపతిననీ, అందరూ తననే ఆరాధించాల్సిందిగా ఆజ్ఞాపించాడు.

అధికార గర్వంతో అంధునిలా ప్రవర్తిస్తున్న హిరణ్యకశిపునితో ప్రహ్లాదుడు "తండ్రీ! సర్వలోకాధిపతి ఆ శ్రీహరే. ఆ నారాయణుడి సాన్నిధ్యం పొందడమే ఈ మానవజన్మ పరమార్థం. ఆ శ్రీహరి చింతన చేయనివాడు పశుసమానుడు" అని అంటాడు. కానీ హిరణ్యకశిపుడు సర్వశక్తిమంతుడైన ఆ శ్రీహరిని మరచి అధికారమదంతో విర్రవీగినందువల్ల నాశనమయ్యాడు. ఆ శ్రీహరియే శరణని నమ్మిన ప్రహ్లాదుడు, ఎన్ని విధాలుగా శిక్షింపబడినా రక్షింపబడ్డాడు.

**శుద్ధి లేని సాధనలు పతన హేతువులు:** మనం చేసే సాధనలో లక్ష్యశుద్ధి లేకపోతే పతనం తప్పదు. హిరణ్యకశిపుడు సాధనా ఫలాన్ని స్వార్థప్రయోజనాల కోసం, పరహింస కోసం వినియోగించి పతనమయ్యాడు. ఈ చరాచర సృష్టిలో తనకు మరణం లేకుండా అన్నివిధాలా జాగ్రత్తలు తీసుకొన్న హిరణ్యకశిపుడు, ఆ శ్రీమన్నారాయణుడి సర్వజ్ఞత్వాన్నీ, సర్వశక్తి మంతత్వాన్నీ, సర్వవ్యాపకత్వాన్నీ మరచిపోయాడు. సర్వాంతర్యామి అయిన ఆ సర్వేశ్వరుడు స్తంభం నుండి బయటకు వచ్చి 'ఇంట్లో కాదు బయట కాదు - మధ్య గడప మీద; ఆకాశంలో కాదు, భూమి మీద కాదు - తొడల మీద; మనిషి కాదు, జంతువు కాదు - నరసింహ రూపంలో; అస్త్రం కాదు, శస్త్రం కాదు-గోళ్ళతో; రాత్రి కాదు, పగలు కాదు- సంధ్యా సమయంలో...' ఇలా హిరణ్యకశిపుడు విధించిన నిబంధనలను ఉల్లంఘించకుండా అతణ్ణి వధించాడు శ్రీహరి. మనం చేసే జప తప సాధనల వల్ల పరిశుద్ధమైన హృదయక్షేత్రంలోనే పరమాత్ముడు ప్రతిష్ఠితుడవుతాడు. అంతేగానీ స్వార్థ బుద్ధితో చేసే సాధనలు సత్ఫలితాలనివ్వవు, భగవంతుణ్ణి ప్రసన్నం చేయవు.

మనం కూడా ఉగ్రనరసింహుని నిజరూపాన్ని చూసి హిరణ్యకశిపునిలా భీతిల్లకుండా, ప్రహ్లాదునిలా ప్రశాంతంగా స్వామిని దర్శించగలగాలంటే మనలో ద్వంద్వ వైఖరి పోయి సంకల్పం, సాధన ఒకటి కావాలి; సర్వజ్ఞులమనే అహంకారం వీడి అణకువతో, శరణాగతి భావంతో సాధన చేయాలి; సాధనలు భగవల్లాభం కోసమే అన్న లక్ష్యశుద్ధిని కలిగివుండాలి; అలాగే కామ క్రోధ లోభ మద మోహాలనే అజ్ఞానపుపొరలు తొలగినప్పుడే మనలోనే ప్రతిష్ఠితుడై ఉన్న ఆ పరమాత్ముని నిజరూప దర్శనం సాధ్యమవుతుందని గ్రహించాలి. అందుకు ఆ శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి మనల్ని అనుగ్రహించి, మన హృదయ క్షేత్రంలో స్వామి నిజరూప దర్శనభాగ్యాన్ని ప్రసాదించాల్సిందిగా ప్రార్థిద్దాం. ❖

**సకల వస్తువులూ బ్రహ్మంచే పరివ్యాప్తమై ఉన్నవి. సకల కర్మలూ బ్రహ్మం వలననే కలుగుచున్నవి. కనుక వెన్న పాలలో వ్యాపించి ఉన్నట్లు బ్రహ్మం సర్వత్రా వ్యాపించి ఉన్నది.** - *ఆది శంకరాచార్యులు*

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+April+2015](http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+April+2015)**

* * *